మీ సమస్యను
మీడియాకు చెప్పాలని ఉందా?
M.V.S.G.TILAK M.Sc., B.Ed.
Uttarandra Regional Bureau Chief
MANAM daily paper AP & TG
journalist.tilak03@gmail.com
Whatsapp : 9494524365
Please send ur news items,
we will publish it on our platform.
manamepaper.com
సంప్రదించండి

మనం
జనం కోసం అక్షర యజ్ఞం...
ఉమ్మడి
ఉత్తరాంధ్ర జిల్లాలు
శనివారం | 20 | జూన్ | 2026 | పేజీలు : 10

# పాయకరావుపేటలో కూటమి విజయోత్సవ వేడుక


2వ పేజీలో



**పాయకరావుపేట , జూన్ 19 ( మనం న్యూస్ ) :** కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నక్కపల్లి మండలం దొడ్డిగల్లు జంక్షన్ నుండి వేంపాడు టోల్ ప్లాజా వరకు కూటమి నేతలు,కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో హోం మంత్రి వంగలపూడి అనిత పాల్గొన్నారు.ర్యాలీ అనంతరం భారతి కన్వెన్షన్ లో విజయోత్సవ సభలో పాల్గొన్న హోంమంత్రి. విజయోత్సవ వేడుక సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ ను హోం మంత్రి అనిత సందర్శించారు.హోం

## జిల్లాలో 23వ విడత అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ నగదు పంపిణీ

### జిల్లాలో అర్హులైన రైతు లబ్ధిదారులు 2,42,536 మంది



**అనకాపల్లి , జూన్ 19 ( మనం న్యూస్ ) :** అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకం కింద 2026–27 సంవత్సరానికి సంబంధించిన తొలి విడత నగదు పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం జూన్ 20 శనివారం మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించనుంది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అందించే రూ. 5,000, కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ కింద అందించే రూ.2,000 కలిపి అర్హులైన రైతుల ఖాతాల్లో మొత్తం రూ.7,000 జమ చేయబడుతుంది. ముఖ్యమంత్రి


2వ పేజీలో

## అత్యంత ఆకర్షణీయంగా కొత్తూరు పార్కు

**అనకాపల్లి , జూన్ 19 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి పట్టణంలో కొత్తూరు దరి విఎంఆర్‌డిఎ అధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న పార్కును అత్యంత ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని, నెల రోజుల్లో పనులు అన్ని విధాల పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణ వ్ గోపాల్ , మెట్రోపాలిటన్ కమిషనర్


2వ పేజీలో

## సౌత్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్‌తో జిల్లా కలెక్టర్ మర్యాదపూర్వక భేటీ

**విశాఖపట్నం , జూన్ 19 ( మనం న్యూస్ ) :** విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ శుక్రవారం విశాఖపట్నంలోని సౌత్ కోస్ట్ రైల్వే ప్రధాన కార్యాలయంలో జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి, రైల్వే శాఖకు సంబంధించిన పలు అంశాలపై పరస్పరం చర్చించుకున్నారు. విశాఖపట్నం నగర అభివృద్ధి, రవాణా మౌలిక సదుపాయాల మెరుగుదల, ప్రజలకు మెరుగైన సేవలు అందించటం లో పరస్పర సహకారంపై వారు అభిప్రాయాలు పంచుకున్నారు.



# జిల్లాలో 23వ విడత అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ నగదు పంపిణీ

ఒకటి తరువాయి నారా చంద్రబాబు నాయుడు పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో కార్యక్రమాన్ని ప్రారంభించనుండగా, రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యక్ష ప్రసారం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా అనకాపల్లి జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మాడుగుల నియోజకవర్గంలో చీడికాడ విద్యుత్ కార్యాలయం సమీప మైదానంలో, చోడవరం నియోజకవర్గంలో రావికమతం ఎంపీడీవో కార్యాలయంలో, ఎలమంచిలి నియోజకవర్గంలో రాంబిల్లి మండలం నారాయణపురం జంక్షన్ సమీపంలోని శ్రీ లక్ష్మీ దేవుళ్ళ కన్వెన్షన్‌లో కార్యక్రమాలు జరుగుతాయి. పాయకరావుపేట నియోజకవర్గంలో ఎస్.రాయవరం మండలం సైతారు పేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో, అనకాపల్లి నియోజకవర్గంలో కశింకోట ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలోని కళ్యాణ మండపంలో, నర్సీపట్నం నియోజకవర్గంలో గోలుగొండ ఎంపీడీవో కార్యాలయంలో, పెందుర్తి నియోజకవర్గంలో సబ్బవరం శ్రీ సీతారామ కళ్యాణ మండపంలో కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ప్రజాప్రతినిధులు, రైతులు, మహిళా రైతులు, కౌలు రైతులు, జేఎల్‌జీ సభ్యులు, ఎఫ్‌పీఓ ప్రతినిధులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా యంత్రాంగం కోరింది. పాయకరావుపేట నియోజకవర్గం, ఎస్.రాయవరం మండలం సైతారు పేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరుగు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, పాల్గొననున్నారు.

# అత్యంత ఆకర్షణీయంగా కొత్తూరు పార్కు

ఒకటి తరువాయి ఎన్ తేజ్ భరత్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ తో కలిసి పార్కు అభివృద్ధి పనులను పరిశీలించారు. పార్కులో చిన్నారులను ఆకర్షించేలా పలు జంతువుల నమూనాలను ఏర్పాటుచేయాలని ఆదేశించారు. పార్క్ ఆవరణలో పచ్చదనం పెంపొందించాలని ఆదేశించారు. పార్క్ లో అన్ని వయస్సుల వారికి అవసరమైన వ్యాయామ పరికరాలను అందుబాటులో తీసుకురాలని ఆదేశించారు . పార్కు ఆవరణ లో సైక్లింగ్ ట్రాక్ లు అభివృద్ధి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, ప్రధాన ప్రణాళికాధికారిణి దివ్య లత, డీఎఫ్వో రమణమూర్తి, పర్యవేక్షక ఇంజినీర్ రాంబాబు, రేంజ్ ఆఫీసర్ శిరీష ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# హెడ్ మాస్టర్ వేధింపులపై గంటాకు ఫిర్యాదు



విశాఖపట్నం , జూన్ 19 ( మనం న్యూస్ ) : చంద్రంపాలెం హైస్కూల్ హెడ్ మాస్టర్ వెంకట్రావు తమను తీవ్ర వేధింపులకు గురి చేస్తున్నారని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు సిబ్బంది ఫిర్యాదు చేశారు. ఎంవీపీ కాలనీ క్యాంప్ కార్యాలయంలో గురువారం ఆయన్ను కలసిన టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ హెడ్ మాస్టర్ తీరుతో ఎదుర్కొంటున్న సమస్యలను ఏకరువు పెట్టారు. అకారణంగా సిబ్బందిని దూషిస్తున్నారని, మహిళా టీచర్లను కించపరుస్తూ మాట్లాడుతున్నారని తెలిపారు.

హెడ్ మాస్టర్ మాటలు భరించలేక జూనియర్ అసిస్టెంట్ బదిలీ చేయించుకుని వెళ్లిపోయారని, ఇప్పుడు ఆ పని తాము చేయాల్సి వస్తుందని వాపోయారు. ఇప్పటికే అనేకసార్లు వెంకట్రావుపై విచారణలు జరిగాయని, పైస్థాయి అధికారులు అండగా ఉండడం వల్ల ఆయన ఆగడాలకు అడ్డులేకుండా పోతోందని చెప్పారు. హెడ్ మాస్టర్ పై ఒక జూనియర్ అసిస్టెంట్, ఒక అటెండర్ తో విచారణ చేయించారంటే జిల్లా అధికారులు సమస్యను ఎంత చిన్నదిగా చూస్తున్నారో అర్థం చేసుకోవచ్చన్నారు. 82 మంది సిబ్బందిలో 70 మందికి పైగా హెడ్ మాస్టర్ ఏకపక్ష విధానాలను వ్యతిరేకిస్తూ చేసిన ఫిర్యాదును ఎమ్మెల్యేకు అందజేశారు. ఇదే ధోరణి కొనసాగితే ఒక్కరు కూడా పనిచేసే పరిస్థితి ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యధిక విద్యార్థులు చదువుతున్న చంద్రంపాలెం హైస్కూల్ రాష్ట్రానికే తలమానికమని, ఎలాంటి క్రమశిక్షణ రాహిత్యాన్ని సహించబోమని గంటా స్పష్టం చేశారు. సిబ్బంది ఫిర్యాదుపై నిజానిజాల నిగ్గు తేల్చి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# పాయకరావుపేటలో కూటమి విజయోత్సవ వేడుక

ఒకటి తరువాయి మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.రెండు సంవత్సరాల కాలంలో ఎన్డీఏ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరిస్తున్నాం.

**ప్రజలకు సేవ చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం**

2013 వరకు నేను ఒక సాధారణ టీచర్ ను. నాకు ఎలాంటి రాజకీయ నేపథ్యం లేదు. నేను చదువుకున్న చదువు వలనే నాకు సీట్ ఇచ్చారు. 2014 నుండి 2019 కాలంలో ఎమ్మెల్యేగా పాయకరావుపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశాను. పాయకరావుపేట నియోజకవర్గ ప్రజలు నన్ను ఒక ఆడపిల్లగానే చూస్తారు. 2019 నుండి 2024 సమయంలో పోరాటాలు చేసాం. పాయకరావుపేట చరిత్రలో ఎన్నడు లేని విధంగా 47 వేల మెజార్టీతో నన్ను గెలిపించారు. పాయకరావుపేట నియోజకవర్గం అభివృద్ధే నా లక్ష్యం. పాయకరావుపేట నియోజకవర్గం ప్రజల ఆశీర్వాదం వలనే నేను మంత్రి అయ్యాను. నేను రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా, నేనెప్పుడూ నియోజకవర్గ అభివృద్ధి కోసమే ఆలోచిస్తాను. ఈ రెండు సంవత్సరాల కాలంలో పాయకరావుపేట నియోజకవర్గానికి సుమారు 650 కోట్లతో అభివృద్ధి పనులు చేశాం. ఎన్డీఏ ప్రభుత్వంలో గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతున్నాయి. గత ప్రభుత్వంలో పందూరు బ్రిడ్జిను గాలికి వదిలేసారు. త్వరలోనే పందూరు బ్రిడ్జిను ప్రారంభిస్తాము. సోమిదేవపల్లి గ్రామానికి 9 కోట్ల రూపాయల ఖర్చుచేసి రిటర్నింగ్ వాల్ నిర్మిస్తున్నాం. అణుకు గిరిజన గ్రామానికి 3 కోట్ల రూపాయలతో రోడ్డు వేస్తున్నాము. అడ్డరోడ్డు కేంద్రంగా రెవిన్యూ డివిజన్ తీసుకొచ్చాం. 20,000 ఉద్యోగాలు నియోజకవర్గ యువతకి ఇస్తానని ఎన్నికల్లో హామీ ఇచ్చాను. స్టీల్ ప్లాంట్ రాక విషయంలో లోకేష్ గారికి జీవితాంతం రుణపడి ఉండాలి. రైతులు త్యాగాలు వలనే స్టీల్ ప్లాంట్ నిర్మాణం సాధ్యమవుతుంది. ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని కూడా అభివృద్ధి చేస్తున్నాం. గత ప్రభుత్వంలో వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని పట్టించుకోలేదు. సి ఎస్ ఆర్ నిధులతో ఉపమాక చెరువును అభివృద్ధి చేస్తున్నాం. ఉపమాక ఆలయంలో చోరీ జరిగితే 48 గంటల్లో పోలీసులు నిందితులను పట్టుకున్నారు. ఎన్నికల వరకు మాత్రమే పార్టీలు. ఎన్నికలు అయ్యాక అభివృద్ధి, సంక్షేమమే మా లక్ష్యం. పాయకరావుపేట నియోజకవర్గంలో వైయస్సార్ నాయకులు పైన ఒక్క కేసైనా పెట్టెనా. పాయకరావుపేట వైసీపీ నాయకులకు విజ్ఞత ఉందని నేను భావిస్తున్నాను. చిన్నపిల్లలకు కూడా పౌడర్ రాస్తాం అది కూడా మేకప్ పైనా. పాయకరావుపేట నియోజకవర్గ ప్రజల కోసం, రాష్ట్ర ప్రజల కోసం ఎన్ని అవమానాలను అయినా పడతానుమేము విమర్శలకు ఎప్పుడు భయపడము. రెండు సంవత్సరాల కాలంలో నేను ఒక్క రూపాయి అవినీతి లేకుండా పాలన సాగిస్తున్నాను. ఎంతమంది నన్ను ఎన్ని రకాలుగా అవమానించాలని చూసిన, నేను వెనకడుగు వేసేది లేదు. నా ధైర్యం నా పాయకరావుపేట ప్రజలు. నా ధైర్యం నా రాష్ట్ర ప్రజలు. నా ధైర్యం నా కూటమి నాయకత్వం.

# మాడుగుల ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ



దేవరాపల్లి , జూన్ 19 ( మనం న్యూస్ ) : మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి 70వ జన్మదినం సందర్భంగా కె.కోటపాడులో శుక్రవారం దేవరాపల్లి మండల టీడీపీ శ్రేణులు ఘనంగా వేడుకలు నిర్వహించాయి. నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలివేలి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు పుష్పగుచ్చాలకు బదులు విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలను ఎమ్మెల్యేకు బహూకరించారు. చదువుకు పెద్దపీట వేసే ఆయన ఆశయానికి ఇది అద్దం పట్టిందని నేతలు అన్నారు. 70వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. మాడుగుల నియోజకవర్గంలో రోడ్లు, సాగునీరు, విద్య, వైద్య రంగాల అభివృద్ధికి బండారు కృషి ఎనలేనిదని మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరావు కొనియాడారు. అధికారంలో ఉన్నా, లేకపోయినా ప్రజల మధ్యే ఉంటూ సమస్యలు తీర్చే నాయకుడని రైవాడ రిజర్వాయర్ ప్రాజెక్టు చైర్మన్ పోతల పాత్రు నాయుడు అన్నారు. పుస్తకాలు బహుకరించే సంస్కృతితో యువతలో చదువుపై ఆసక్తి పెంచుతున్నారని మండల తెలుగు యువత అధ్యక్షుడు చిటిమిరెడ్డి నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పెద్దాడ వెంకటరమణ, చల్లా తాతయ్యలు, దీవి శంకర్, మాడుగుల మార్కెటింగ్ డైరెక్టర్ బంధం అప్పలరాజు, చామంతుల సన్యాసిరావు, చిరికి గోవింద్, పెద్దాడ చిన ఎరుక నాయుడు, సత్యనారాయణ, ఆదిరెడ్డి వెంకట్రావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్సెలర్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మీ మిట్టల్ 20వ వార్షికోత్సవ ప్రసంగం



**విశాఖపట్నం , జూన్ 19 ( మనం న్యూస్ ) :** ఈ ఏడాది జూలై 31 న తన 20 వ వార్షికోత్సవానికి ముందు, ఆర్సెలర్ మిట్టల్ తన ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మీ మిట్టల్ నుండి ఒక ప్రత్యేక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. జూన్ 15 మరియు 16 తేదీలలో న్యూయార్క్ లో జరిగిన వరల్డ్ స్టీల్ డైనమిక్స్ వార్షిక గ్లోబల్ స్టీల్ డైనమిక్స్ ఫోరమ్ 2026 లో హాజరైన వారికి ఈ సందేశాన్ని అందించారు. మిట్టల్ స్టీల్ మరియు ఆర్సెలర్ విలీనానికి అంగీకరించడానికి కొద్దిసేపటి ముందు ఈ కార్యక్రమంలో తాను చేసిన ప్రసంగాన్ని మిట్టల్ గుర్తు చేసుకున్నారు. గత రెండు దశాబ్దాలను ప్రతిబింబిస్తూ, ఆర్థిక సంక్షోభం నుండి కోవిడ్ 19 మహమ్మారి నుండి చైనా ఉక్కు పరిశ్రమ పెరుగుదల వరకు ప్రధాన ప్రపంచ మార్పులను నావిగేట్ చేయడానికి స్కేల్, వైవిధ్యం మరియు చేరుకోవడంతో ఈ కలయిక బలమైన, మరింత స్థితిస్థాపక వ్యాపారాన్ని ఎలా సృష్టించిందో మిట్టల్ ఎత్తి చూపారు. 2006 లో కంటే వేగంగా కదిలే మార్కెట్లు, ఎక్కువ సాంకేతిక మార్పు మరియు మరింత సంక్లిష్టమైన ఆపరేటింగ్ వాతావరణంతో పరిశ్రమ ఎలా అభివృద్ధి చెందిందో కూడా ఆయన వివరించారు. భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న మార్కెట్ల నుండి డిమాండ్, అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలలో మౌలిక సదుపాయాల పునరుద్ధరణ మరియు ఇంధన పరివర్తన ఆధారంగా ఉక్కు కోసం దీర్ఘకాలిక దృక్పథంపై మిట్టల్ విశ్వాసం వ్యక్తం చేశారు. దేశీయ పారిశ్రామిక విధానం యొక్క పెరుగుతున్న పాత్రను మరియు బలమైన, పోటీతత్వ ఉక్కు పరిశ్రమను నిర్వహించడం యొక్క ప్రాముఖ్యతను కూడా ఆయన నొక్కిచెప్పారు. “గత 20 సంవత్సరాలు చైనా అద్భుతమైన వృద్ధిని ప్రదర్శించింది. ఇప్పుడు భారీ మౌలిక సదుపాయాల విస్తరణ, వేగవంతమైన పట్టణ గృహ వృద్ధి, ఇంధన పరివర్తన మౌలిక సదుపాయాలతో భారతదేశం వంతు వచ్చిందన్నారు. నేను 20 సంవత్సరాలలో వెనక్కి తిరిగి చూస్తే, విలీనం నిజంగా బలమైన సంస్థను సృష్టించిందని నేను నిజంగా నమ్ముతున్నాను, ఇది ఎక్కువ స్థాయి, వైవిధ్యం, స్థితిస్థాపకత మరియు వ్యూహాత్మక పరిధి నుండి ప్రయోజనం పొందింది. స్పష్టంగా ఎప్పటిలాగే మేము ఊహించని సంఘటనలు ఉన్నాయన్నారు. ప్రపంచ ఆర్థిక సంక్షోభం యొక్క తదుపరి ప్రకంపనలు ఇప్పటికీ మనతో ఉన్నాయి మరియు కోవిడ్ నుండి పతనం కూడా అదే విధంగా నాటకీయంగా ఉంది. మేము విడిగా చేయగలిగిన దానికంటే మేము కలిసి ఈ ప్రకంపనలను మెరుగ్గా నిర్వహించాము అని నేను బలంగా నమ్ముతున్నాను అని చెప్పారు. 2026 లో పనిచేయడం 2006 కు చాలా భిన్నంగా ఉంటుంది. నేడు మార్కెట్లు వేగంగా కదులుతాయి, పోటీ మరింత ప్రపంచవ్యాప్తంగా ఉంది, సాంకేతికత నిరంతరం మారుతుంది మరియు కంపెనీలు నిజ సమయంలో మార్పు స్వీకరించాలని భావిస్తున్నారు. మనలాంటి సాంప్రదాయ పరిశ్రమలు కూడా 2006 లో చేసినదానికంటే వేగవంతమైన, మరింత ప్రపంచవ్యాప్త, మరింత డేటా-ఆధారిత మరియు మరింత పర్యావరణపరంగా నిర్బంధించబడిన ప్రపంచంలో పనిచేస్తాయన్నారు.

# సెవెన్ ఆలివ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి అద్దాల పంపిణీ

**అనకాపల్లి / చీడికాడ , జూన్ 19 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లా మాడుగుల నియోజకవర్గం, చీడికాడ మండలం పరిధిలోని కోణం గ్రామంలో “ సెవెన్ అలివ్స్ ఫౌండేషన్” మరియు ట్రైబల్ ఔట్రీచ్ హెల్త్ ఇనిషియేటివ్ ఆధ్వర్యంలో శుక్రవారం గొప్ప సేవా కార్యక్రమం నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సేవా కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని కంటిచూపు తక్కువగా ఉన్న మరియు దృష్టి లోపాలతో బాధపడుతున్న పిల్లలకు, పెద్దలకు, వృద్ధులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా




స్పెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ మరియు డిప్యూటీ కలెక్టర్లు ముఖ్య అతిథులుగా హాజరై, తమ చేతుల మీదుగా లబ్ధిదారులకు కంటి అద్దాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల్లోని ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి, ఇలాంటి ఉచిత కంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. సెవెన్ ఆలివ్స్ ఫౌండేషన్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు, స్థానిక నాయకులు, వైద్య సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు. కంటి చూపు సమస్యలతో ఇబ్బంది పడుతున్న తమకు ఉచితంగా అద్దాలు పంపిణీ చేయడం పట్ల స్థానిక ప్రజలు ఫౌండేషన్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# 23న విశాఖలో ఏపీ శాసనసభ పిటీషన్స్ కమిటీ పర్యటన

**విశాఖపట్నం , జూన్ 19 ( మనం న్యూస్ ) :** ఆంధ్రప్రదేశ్ శాసనసభ పిటిషన్స్ కమిటీ ఈ నెల 23న విశాఖపట్నం జిల్లాలో పర్యటించనుంది. కమిటీ సభ్యులు జూన్ 22న విజయవాడ నుంచి జన్మభూమి ఎస్ఎఫ్ ఎక్స్‌ప్రెస్ ద్వారా బయలుదేరి అదే రోజు సాయంత్రం విశాఖపట్నానికి చేరుకుంటారు. జూన్ 23 ఉదయం 10 గంటలకు కమిటీ వివిధ శాఖల అధికారులతో కలెక్టరేట్ మీటింగు హాలులో సమావేశమై ప్రజా పిటిషన్లకు సంబంధించిన అంశాలపై సమీక్ష నిర్వహించనుంది. ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ శాఖకు సంబంధించిన ఏపీఐఐసీ భూవివాదాలు, గాజువాక అపారెల్ పార్క్, పునరావాస కుటుంబాలకు ప్లాట్ల కేటాయింపు తదితర అంశాలపై చర్చ సాగనుంది. అనంతరం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ & అర్బన్ డెవలప్‌మెంట్ శాఖకు సంబంధించిన టిడిఆర్ ఆస్తులు, రోడ్డు విస్తరణ, భూసేకరణ పరిహారం అంశాలపై సమీక్ష ఉంటుంది. రెవెన్యూ శాఖకు సంబంధించిన 22-ఏ జాబితా, గృహ స్థలాల క్రమబద్ధీకరణ, నిషేధిత ఆస్తుల జాబితా నుంచి భూముల తొలగింపు అంశాలపై కూడా కమిటీ చర్చించనుంది. అదేవిధంగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ & ఇన్వెస్ట్‌మెంట్ శాఖ పరిధిలో జెట్టి నిర్మాణం, జి.ఓ.ఎం.ఎస్. నెం.26 అమలు అంశాలపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకోనుంది. కమిటీ సభ్యులు జూన్ 23 రాత్రి విశాఖపట్నం నుంచి ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్‌లో విజయవాడకు బయలుదేరి, జూన్ 24 ఉదయం అక్కడికి చేరుకుంటారు. ఈ మేరకు సెక్రటరీ జెనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర షెడ్యూల్ తో కూడిన ప్రకటన విడుదల చేశారు.

# నక్కపల్లిలో ప్రజల వినతులు స్వీకరించిన హోంమంత్రి అనిత




**నక్కపల్లి , జూన్ 19 ( మనం న్యూస్ ) :** నక్కపల్లిలోని హోంమంత్రి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు.

ఈ సందర్భంగా హోంమంత్రి ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడి వారి సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. ప్రతి వినతిని శ్రద్ధగా పరిశీలించిన ఆమె, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించగా, మరికొన్ని అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు.

# విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే తనయుడు

**లావేరు , జూన్ 19 ( మనం న్యూస్ ) :** స్థానిక రణస్థలం మండలం బంటుపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కుమారుడు తేజబాబు రైతులకు వరి విత్తనాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అధిక దిగుబడి పంటలు పండించాలంటే నాణ్యమైన విత్తనాలు ప్రభుత్వం మంజూరు చేస్తేనే రైతుకు మేలు జరుగుతుందని తెలిపారు కూటమి ప్రభుత్వం రైతుల పాక్షపాత ప్రభుత్వమని కొనియాడారు



అదేవిధంగా రైతులు భిన్నమైన వాణిజ్య పంటలకు ఎక్కువగా మొగ్గుచూపితే అధి క రాబడి వస్తుందని తెలిపారు జరుగుతున్న బంటుపల్లిలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎలా జరుగుతుందో అధికారులను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు

# చర్మానికి అవసరమైన 6 ప్రాథమిక పోషకాలు



**విశాఖపట్నం , జూన్ 19 ( మనం న్యూస్ ) :** సరైన పోషకాలు లేని ఆహారపు అలవాట్లను కేవలం స్కిన్‌కేర్ ఉత్పత్తులతో ఏమాత్రం భర్తీ చేయలేరని, శరీరానికి అవసరమైన సూక్ష్మపోషకాలు అందనప్పుడు, ఆ ప్రభావం నేరుగా ముఖంపైనే కనిపిస్తుంది. చర్మం నిర్జీవంగా, పొడిబారిపోవడమే కాకుండా ముడతలు కూడా త్వరగా వస్తాయని మ్యాక్స్ హెల్త్‌కేర్ డైటెటిక్స్ రీజినల్ హెడ్ రితికా సమాద్దర్ అన్నారు. ఈ మేరకు జరిగిన అవగాహన సదస్సు లో ఆమె మాట్లాడుతూ కడిగేస్తే పోయేది కాకుండా.. నిజమైన మరియు దీర్ఘకాలం నిలిచి ఉండే సహజ నిగారింపును సొంతం చేసుకునేందుకు , కణాల స్థాయి నుంచి చర్మానికి పోషణనిచ్చే ఆరు ప్రాథమిక పోషకాల గురించి వివరించారు. విటమిన్ ఇ: కొవ్వులో కరిగే యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేసే విటమిన్ ఇ, కాలుష్యం మరియు సూర్యుని అతినీలలోహిత కిరణాల వల్ల కలిగే ఆక్సీకరణ నష్టం నుంచి చర్మ కణాలను రక్షిస్తుందన్నారు. 'కాలిఫోర్నియా బాదం' పప్పులలో ఈ పోషకం పుష్కలంగా ఉ ంటుందన్నారు. ఉదయం తాగే స్మూతీలో లేదా బ్రేక్‌ఫాస్ట్‌లో కొన్ని బాదం పప్పులను కలుపుకోవడం ద్వారా దీనిని సులభంగా అలవాటు చేసుకోవచ్చు అన్నారు. అదేవిధంగా విటమిన్ సి చర్మాన్ని బిగుతుగా, సాగే గుణంతో ఉంచేది 'కొల్లాజెన్'. ఈ కొల్లాజెన్‌ను ఉత్పత్తి చేయడానికి శరీరానికి విటమిన్ సి అత్యంత అవసరం అన్నారు. ఉసిరి, సిట్రస్ జాతి పండ్లు (నిమ్మ, నారింజ తదితరాలు), బెల్ పెప్పర్స్ (క్యాప్సికమ్) ద్వారా రోజువారీ విటమిన్ సి అవసరాలను సులభంగా తీర్చుకోవచ్చన్నారు ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఈ ఆరోగ్యకరమైన కొవ్వులు చర్మపు పైపొరను ఏర్పరుస్తాయి. ఇవి చర్మంలో తేమను నిలుపుకోవడమే కాకుండా హానికరమైన పదార్థాలను లోపలికి రానివ్వకుండా అడ్డుకుంటా యన్నారు. అవిసె గింజలు, బాదం మరియు చియా సీడ్స్ వంటి మొక్కల ఆధారిత వనరులను రోజువారీ భోజనంలో ఎంతో సులభంగా చేర్చుకోవచ్చు అన్నారు. జింక్ చర్మం లోపలి పొరల్లో నూనె ఉత్పత్తిని జింక్ నియంత్రిస్తుంది, అలాగే కణాల మర మ్మత్తుకు తోడ్పడుతుంది. అందుకే జింక్ తీసుకోవడం వల్ల చర్మం క్లియర్‌గా ఉంటుందన్నారు. బీటా కెరోటిన్ విటమిన్ ఏ కు ముందు రూపమే ఈ బీటా కెరోటిన్. ఇది చర్మ కణాల పునరుత్పత్తి ని వేగవంతం చేస్తుంది. చనిపోయిన కణాలు పేరుకుపోవడం వల్ల వచ్చే నిర్జీవత్వాన్ని ఇది నివారిస్తుంది. ఇది చర్మానికి ఆరోగ్యకరమైన ఛాయను ఇస్తుంది. క్యారెట్లు, చిలగడదుంపలు మరియు బచ్చలికూర ద్వారా దీనిని అత్యంత సులభంగా, తక్కువ ఖర్చుతో పొందవచ్చు అని, అదేవిధంగా. బయోటిన్ గుడ్లు, కాలిఫోర్నియా బాదం వంటి నట్స్, అరటిపండ్లు ఈ బి విటమిన్ ను అందించే సులభమైన వనరులు బాగా ఉపయోగం అన్నారు.

# ఓటర్ల జాబితా సవరణపై అప్రమత్తంగా ఉండాలి

**- 'మై టీడీపీ యాప్' ద్వారా ఓట్ల తొలగింపునకు కుట్ర**
**- ఎస్ఐఆర్ పేరుతో అధికార పక్షం చేసే అవకతవకలు, అక్రమాలను అడ్డుకోవాలి**
**- ఓట్ల గల్లంతు జరగకుండా బూత్ స్థాయి కమిటీలు అప్రమత్తంగా ఉండాలి**
**- మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్**



**విశాఖ , జూన్ 19 ( మనం న్యూస్ ) :** ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (సర్) ప్రక్రియపై వైఎస్సార్‌సీపీ విశాఖ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. అధికార కూటమి ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం, 'మై టీడీపీ యాప్' ద్వారా తమకు అనుకూలంగా ఉన్న ఓట్లను, ముఖ్యంగా నిర్దిష్ట సామాజిక వర్గాల ఓట్లను భారీగా తొలగిస్తోందని ఆరోపించారు. 'మై టీడీపీ యాప్' ను ఉపయోగించి ఓట్ల తొలగింపునకు అధికార పార్టీ కుట్ర పన్నుతోందని, సవరణ ప్రక్రియలోకి టీడీపీ వైరస్‌లా చొరబడిందని దుయ్యబట్టారు. ఓటర్ల జాబితా సవరణ (సర్) ప్రక్రియపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు దక్షిణ నియోజకవర్గంలోని 27,31,35 వార్డులలో వాసుపల్లి గణేష్ కుమార్ పర్యటించారు.

ఈ సందర్భంగా బి.ఎల్.ఏ.,బి.ఎల్.ఓ లు సమన్వయం గా పనిచేయాలని సూచించారు. వైసిపి మద్దతుదారుల ఓట్లను తొలగించేందుకు ఫారం -7 వాడాలని ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. దుర్మార్గపు ఆలోచనలు తిప్పికొట్టే విధంగా, ప్రతి ఇంటికి వెళ్లి క్షుణ్ణంగా, వారి అప్లికేషన్లు పరిశీలించి, లోటు పాట్లు సరిదిద్దేలా, బి.ఎల్. ఏ లు పనిచేయాలన్నారు. ఓట్ల తొలగింపులపై స్థానికంగా ఉన్న ఎన్నికల అధికారులకు, అవసరమైతే రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి ఫిర్యాదులు చేసి, జాబితాను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తామని వెల్లడించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఓట్ల గల్లంతు జరగకుండా బూత్ స్థాయి కమిటీలు ఎలా అప్రమత్తంగా ఉండాలో ఎస్ఐఆర్ పేరుతో అధికార పక్షం చేసే అవకతవకలు, అక్రమాలను అడ్డుకోవాలని సూచించారు. పార్టీ ఓట్లు తొలగించకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. బూత్ కమిటీలు చేయబోయే పని చాలా కీలకమన్నారు. ఇటీవల సాంకేతిక పరిజ్ఞానం చాలా పెరిగిందన్నారు. అదే టెక్నాలజీ మోసం చేయడానికి కూడా వినియోగపడుతుందని వెల్లడించారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని, మనం చాలా అప్రమత్తంగా పని చేయాల్సి ఉ ంటుందని వెల్లడించింది. ఓట్లు తీసివేయకుండా, అక్రమ ఓట్లు చేర్చకుండా చాలా జాగ్రత్త పడాల్సి ఉంటుందన్నారు. వ్యవస్థలను మేనేజ్ చేయడంలో చంద్రబాబు నాయుడు తర్వాతే ఎవరైనా అని పేర్కొన్నారు. 2019 ఎన్నికలకు ముందు 40 నుంచి 45 లక్షల ఓట్లు తొలగించారని, ఆ సమయంలో జగన్ నాయకత్వంలో ఢిల్లీకి వెళ్లి ఎన్నికల సంఘాన్ని కలిసి ఫిర్యాదు చేశామన్నారు.. 2002 నాటి ఓటర్ల జాబితాను ఆధారంగా తీసుకుని ఓటర్ల జాబితా సవరణ జరుగుతోందన్నారు. అప్పటి నుంచి రాష్ట్రంలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమం లో 27వ వార్డ్ ప్రెసిడెంట్ నీలపు సర్వేశ్వరరెడ్డి, 31వ వార్డ్ ప్రెసిడెంట్ దొడ్డి బాపు ఆనంద్, 35వ వార్డ్ ప్రెసిడెంట్ ఆలుపన కనకరెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ గనగాళ్ల రామరాజు, జిల్లా సెక్రటరీ అభిరెడ్డి ఆదివిష్ణు, స్టేట్ బీసీ సెల్ సెక్రటరీ లండ రమణ,జిల్లా స్టూడెంట్ సెల్ ఉపాధ్యక్షులు గరికన వెంకటేష్, జిల్లా స్టూడెంట్స్ జనరల్ సెక్రెటరీ పిలక మోహన్, గంగాధర్ వైస్సార్సీపీ దీూా ప్రెసిడెంట్స్ పాల్గునారు

# మండల సర్వసభ్య సమావేశం – ప్రజా సమస్యలపై సమీక్ష



**దేవరాపల్లి , జూన్ 19 ( మనం న్యూస్ ) :** మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా సభ జరిగింది.గత సమావేశంలో ప్రస్తావించిన తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ వంటి సమస్యల పరిష్కార పురోగతిని సభ్యులు సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.వ్యవసాయం, విద్య, వైద్య ఆరోగ్యం, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, సచివాలయం తదితర శాఖల అధికారులు తమ శాఖలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతి నివేదికలను సభ ముందు ఉంచారు.మండల ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి సూచించారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలం దృష్ట్యా అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య పనులు ముమ్మరం చేయాలని, కాలువల్లో పూడికతీత చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరుపై నివేదిక ఇవ్వాలని ఎంఈవోకు సూచించారు.గ్రామ సచివాలయాల ద్వారా అందుతున్న సేవలపై ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఎంపీడీవో కిరణ్ వరప్రసాద్ కోరారు. ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే స్థానిక ఎంపీటీసీ, లేదా సచివాలయ సిబ్బంది దృష్టికి తీసుకురావాలని జెడ్పీటీసీ కర్రి సత్యం ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో ఎంపీడీవో కిరణ్ వరప్రసాద్, జెడ్పీటీసీ కర్రి సత్యం, తహసిల్దార్ పి. లక్ష్మీదేవి, వైస్ ఎంపీపీలు పంచాడ సింహాచలం నాయుడు, ఉగ్రోకుల గంగాభవాని, ఎంపీటీసీలు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# చిట్టీ గడ్డపై మంత్ర నిర్మాణానికి ప్రణాళిక



**ముంచంగి పుట్టు , జూన్ 19 ( మనం న్యూస్ ) :** అల్లూరి జిల్లా,ముంచింగిపుట్టు మండలం, సుజనకోట పంచాయతీలో గల కుమ్మరిపుట్ గ్రామంలో మత్యగడ్డ (చిట్టిగడ్డ)నిర్మాణానికి ఇంజనీరింగ్ అధికారులు కొలతలు తీశారు. ఈ కార్యక్రమంలో కె జాగ్రత్రాయ్ మాట్లాడుతు సుమారుగా 25 సంవత్సరాల నుండి మూడు పంచాయతీకి చెందిన ప్రజలుబి, వైద్యం, విద్య వ్యాపారాలకు, నిత్యవసరాలు తెచ్చుకుటాకు రాకపోకలకు చాలా బాధపడుతున్నారు, కుమ్మరిపుట్, చుటుపక్కల గ్రామస్తులు గడ్డదాటే క్రమంలో చాలా మందికి ప్రమాదాలు జరుగుతున్నాయి .ఈ విషయం పై వంతెన నిర్మాణం చేయాలనీ ఎన్నో ఏళ్ళు తరబడి గత ప్రభుత్వాలకు గోడు వినిపించి విన్నపాలు చేసిన ఎటువంటి స్పందన లేదు. కావునగత జూన్ నెల 28 తేదీన జరిగిన మహానాడు హైబ్రిడ్ వర్చువల్ పద్ధతి కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులందరూ కలిసి ఈ సమస్యను మండలంలోనే తీరని పెద్ద సమస్యగా భావించుకుని మహానాడు కార్యక్రమంలో తీర్మానించి అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు.జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ కి,పంపించి తెలియజేయటం జరిగింది .దీనికి ప్రభుత్వం వారు సానుకూలంగా స్పందిస్తూ,అల్లూరి జిల్లా కలెక్టర్ కి ఆ సమస్యను వెంటనే పరిష్కారించాలని తెలియచేసారు, శుక్రవారం ప్రభుత్వ ఆదేశాలు మేరకు ఇంజనీరింగ్ అధికారులు సర్వే నిర్వహించి అంచనాలు రూపొందించి ఉన్నతాధికారులకు పంపడం జరుగుతుంది అని తెలిపారు. ఈకార్యక్రమంలోఆర్. శ్రావణ్ కుమార్ .జనసేన అధ్యక్షులు.కె జాగత్రాయ్.టీడీపీ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి.వి రమేష్.సుజనకోట పంచాయతీ మాజీసర్పంచ్ .ఎమ్. చిన్నిబాబు. టీడీపీ యువత అధ్యక్షులుబి రామారావు. టీడీపీ పార్టీ మండల క్లస్టర్ ఇంచార్జ .జి. సతీష్ జనసేన కార్యదర్శి ఎమ్. ప్రభాకర రావు .మండల సంయుక్త కార్యదర్శి.కె.సింహాచలం.యూనిట్ ఇంచార్జి.మరియు గ్రామస్తులు సచివాలయం ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గున్నారు.

## భవిత కేంద్రంలో ఉచిత ఉపకరణాల పంపిణీ



**భీమునిపట్నం , జూన్ 19 ( మనం న్యూస్ ) :** స్థానిక భవిత కేంద్రంలో ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పాల్గొన్నారు. పద్మనాభం, ఆనందపురం, భీమునిపట్నం మండలాలకు సంబంధించిన 72 మంది దివ్యాంగ బాల, భాలికలకు విద్యాభ్యాసన సామగ్రి, అభ్యసన సామాగ్రి, 56 వీల్ చైర్లు, 10 రో లెటర్స్, 03 సెరిబ్రల్ పాలసీ చైర్స్ గంటా శ్రీనివాస రావు చేతుల మీదుగా అందజేయడం జరిగినది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే ప్రత్యేక అవసరాలు గల పిల్లలతో మమేకమై వారి యొక్క దైనందిన జీవితంలో మరియు విద్యా పరంగా ప్రభుత్వం అందిస్తున్నటు వంటి పథకాలు ఇతర సేవల గురించి తెలియజేస్తూ వారికి ఇంకను పై స్థాయిలో అవసరమైనటువంటి ఎటువంటి సేవలు అయినా కల్పిస్తానని హామీ ఇస్తూ తల్లిదండ్రులందరికి ప్రత్యేకమైన సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సమగ్ర శిక్ష డాక్టర్ జె. చంద్రశేఖర్ మరియు జిల్లా సహిత విద్యా సమన్వయకర్త యు.నీరజ ప్రత్యేక ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## సీలేరు నది ఒడ్డున అక్రమ రిసార్ట్స్ తొలగించాలి

### వర్షాకాలంలో మోతుగూడెంకు ముప్పు పొంచి ఉంది: ఆదివాసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుంజా శ్రీను



**పోలవరం జిల్లా, చింతూరు , జూన్ 19 ( మనం న్యూస్ ) :** చింతూరు మండలంలోని మోతుగూడెం ప్రాంతంలో శబరి ఉపనది సీలేరు నది ఒడ్డున నిర్మించిన అక్రమ రిసార్ట్స్‌పై మరోసారి ఆదివాసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. జీవనదిగా పేరుగాంచిన శబరి- సీలేరు నది ప్రవాహానికి అడ్డుగా కొందరు బడాబాబులు మోతుగూడెం గ్రామం వద్ద అక్రమ నిర్మాణాలు చేపట్టడం వల్ల భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. శబరి నది పరివాహక ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టి, నది సహజ ప్రవాహాన్ని మార్చే విధంగా అడ్డుకట్టలు వేయడం ఆందోళనకరమని ఆయన పేర్కొన్నారు. నది బఫర్ జోన్‌కు సంబంధించిన నిబంధనలను పూర్తిగా పక్కనపెట్టి నిర్మాణాలు చేపట్టడమే కాకుండా, వాటిని రిసార్ట్స్‌గా అభివృద్ధి చేసి అద్దెలకు ఇవ్వడం బాధ్యతారాహిత్య చర్యగా అభివర్ణించారు. రానున్న భారీ వర్షాల సమయంలో శబరి నదిలో వరద ఉధృతి పెరిగితే, నది జలాలు మోతుగూడెం గ్రామంపై ప్రభావం చూపే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా నది ఒడ్డున నిర్మించిన ఈ కట్టడాలు వరదల సమయంలో కొట్టుకుపోయే ప్రమాదం కూడా ఉందని పేర్కొన్నారు. కొద్ది రోజుల క్రితం ఈ ప్రాంతం ఏపీ జెన్‌కో పరిధిలోని భూమిగా గుర్తించి, నది ప్రవాహానికి అడ్డుగా ఉన్న నిర్మాణాలను తొలగించాలని సంబంధిత అధికారులు నోటీసులు జారీ చేసినట్లు సమాచారం ఉందన్నారు. అయితే ఆ నోటీసులకు ఇప్పటివరకు సరైన స్పందన లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని వ్యాఖ్యానించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణను దృష్టిలో పెట్టుకుని అధికారులు వెంటనే స్పందించాలని, శబరి నది బఫర్ జోన్‌లో ఉన్న అక్రమ రిసార్ట్స్‌తో పాటు ఇతర కార్పొరేట్ కట్టడాలను కూడా తొలగించాలని కుంజా శ్రీను డిమాండ్ చేశారు. ప్రకృతి వనరులను కాపాడటంతో పాటు నది సహజ ప్రవాహానికి ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. గ్రామీణ ప్రాంతాల భద్రత, పర్యావరణ పరిరక్షణ కోసం అధికారులు ముందుచూపుతో వ్యవహరించాలని స్థానికులు కూడా అభిప్రాయపడుతున్నారు.

## జిల్లా స్థాయి పీఎం కిసాన్ చీడికాడలో ప్రారంభం



**అనకాపల్లి / చీడికాడ , జూన్ 19 ( మనం న్యూస్ ) :** 23వ పీఎం కిసాన్ జిల్లా స్థాయి కార్యక్రమాన్ని చీడికాడలో ప్రారంభిస్తున్నట్లు చీరికడ వ్యవసాయ అధికారిని కృష్ణవేణి తెలిపారు. ప్రధానమంత్రి ద్వారా , ముఖ్య మంత్రి ద్వారా 23 వ పి ఎం కిసాన్ నిధులు 2000/- మరియు 2వ సంవత్సరం మొదటి విడత అన్నదాత సుఖీభవ రూ5000/- మొత్తం రూ 7000/- రైతుల ఖాతా లో జమ కార్యక్రమము ప్రారంభించనున్నారు. రైతులకు పెట్టబడి సాయం గా మరియు ఆర్థిక భరోసా సంవత్సరానికి రూ 20000 శాసన సభ్యులు బండారు సత్యనారాయణమూర్తి ఆదేశాల మేరకు నియోజక వర్గ స్థాయి కార్యక్రమము చీడికాడ గ్రామం, కరెంట్ ఆఫీస్ దగ్గర నిర్వహించడం జరుగుతుంది. జిల్లా కలెక్టర్ వారు హాజరవుతున్నారు .కావునా ప్రజాప్రతినిధులకు, కూటమి నాయకులకు, సిబ్బంది తప్పక హాజరు కావాలని ఆమె కోరారు.

## ఏపీ ఏఐఎంఎస్ యాప్ పై రైతులకు అవగాహన



**మంచంగిపుట్టు , జూన్ 19 ( మనం న్యూస్ ) :** మండలంలోని రైతులకు అన్ని రైతు సేవ కేంద్రాలలో రైతులకి ఏ పి ఏ ఐ ఎం ఎస్ యాప్ రైతులు మొబైల్స్ లో డౌన్లోడ్ చేయించి వాటి ఉపయోగాలు రైతులకు వివరించినట్లు వ్యవసాయ అధికారి తెలిపారు. ఏపీ ఏఐఎంఎస్ యాప్లో రైతులకువివిధ పంటల యాజమాన్య పద్ధతులు గురించి మార్కెటింగ్ సదుపాయం ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పంటల దిగుబడులు వాతావరణ సూచనలు మద్దతు ధరలు వివిధ పంటలకు అన్నదాత సుఖీభవ పంటల సస్య రక్షణ గురించి రైతుకి ఈ యాప్ ద్వారా వ్యవసాయ అనుబంధ శాఖల సూచనలు సలహాలు ఇవ్వటం జరిగింది.అందుకని ప్రతి రైతు ఈ యాప్తమ మొబైల్స్ లో డౌన్లోడ్ చేసుకోవాలి. అలాగే రైతులకి కావలసిన వరి రాగులు విత్తనాలు 90 శాతం రాయితీ పై సన్న చిన్న కారు రైతులకు ఇస్తున్నామన్నారు.

# నగరంలో నీటి ఎద్దడి

**విశాఖపట్నం , జూన్ 19 ( మనం న్యూస్ ) :** నగరంలో నీటి ఎద్దడి చాలా తీవ్రంగా ఉంది. భూగర్భ జలాలు బాగా అడుగంటిపోయాయి. వేసవి ముగిసి నైరుతుపవనాలు వచ్చినా వర్షాలు పెద్దగా పడడం లేదు. ఎల్‌నినో ప్రభావం కొట్టొచ్చినట్టు కనపడుతోంది. దీంతో బోర్ల నీటిపై ఆధారపడిన గ్రూపు హౌసులు, అపార్టుమెంట్లలో ఉంటున్నవారు చాలా ఇబ్బంది పడుతున్నారు. ట్యాంకర్ల నీటిపై ఆధారపడుతున్నారు. నగరంలో మద్దిలపాలెం, ఇసుకతోట, ఆరిలోవ, హనుమంతవాక, వన్‌టౌన్, అక్కయ్యపాలెం, పెదవాల్తేరు, ఈస్ట్ పాయింట్ కాలనీ, ఎన్ఏడీ, కంచరపాలెం, ఎండాడ, పీఎం పాలెం, మధురవాడ, కొమ్మాది...ఇలా అనేక ప్రాంతాల్లో బోర్లు ఎండిపోయాయి. నాలుగు గంటలు విరామం ఇచ్చి బోర్ ఆన్ చేస్తే పావుగంట మాత్రమే నీరు వస్తోంది. అలా రోజుకు ఆరుసార్లు వేస్తే...మొత్తమ్మీద గంటన్నర మాత్రమే నీరు వస్తోంది. ఇది వారి అవసరాలకు ఏమాత్రం సరిపోవడం లేదు. బోర్‌తో పాటు జీవీఎంసీ నీటి కనెక్షన్ ఉండడంతో వ్యక్తిగత గృహాలకు పెద్దగా ఇబ్బంది లేదు. అదే గ్రూపు హౌస్‌ల్లో అయితే ఉదయం ఒక గంట, సాయంత్రం ఒక గంట మాత్రమే పైన ట్యాంకర్ నుంచి ఫ్లాట్లకు నీరు ఇస్తున్నారు. అపార్టుమెంట్లలో అయితే ట్యాంకర్ల ద్వారా ప్రతిరోజు నీటిని తెప్పించుకుంటున్నారు. దీనికి అయ్యే ఖర్చు కోసం ప్రతి ఫ్లాట్ నుంచి అదనపు మొత్తం వసూలు చేస్తున్నారు. ఇది ప్రతి నెలా ఇచ్చే మెయింటెనెన్స్‌కు అదనం. రోజుకు ఎలా లేదన్నా ప్రతి ఫ్లాట్‌కు రూ.100 నుంచి రూ.150 రోజూ వెచ్చించాల్సి వస్తోంది. జీవీఎంసీ అధికారులు నగరంలో టీఎస్‌ఆర్ కాంప్లెక్స్, ఎండాడ, మాధవధార, తదితర ప్రాంతాల్లోని ఫిల్లింగ్ స్టేషన్ల ద్వారా ట్యాంకర్ల నీటిని విక్రయిస్తున్నారు. కిలో లీటరుకు రూ.90 చొప్పున చలానా కడితే ట్యాంకర్లకు నీటిని ఇస్తారు. ఆటోలకు కిలో లీటరు, చిన్న ట్యాంకర్లకు 2 కిలోలీటర్లు, 6 కిలోలీటర్ల చొప్పున నీటిని ఇస్తున్నారు. వీటిని ఆ డ్రైవర్లు/యజమానులు బయటకు తీసుకువెళ్లి అవసరమైన వారికి డిమాండ్ దూరాన్ని బట్టి అమ్ముకుంటున్నారు. రవాణా చార్జీలు అన్నీ కలుపుకొని లాభానికి విక్రయిస్తున్నారు. ఈ ధరలపై ఎవరికీ నియంత్రణ లేదు. డిమాండ్‌ను బట్టి 6 కిలోలీటర్ల ట్యాంకర్‌ను రూ.3 వేల నుంచి రూ.4 వేల వరకు అమ్ముకుంటున్నారు. నగరంలో నీటిఎద్దడిని దృష్టిలో ఉంచుకొని శివారు ప్రాంతాల్లో కొందరు బోర్లను ప్రత్యేకంగా తవ్వి, నీటిని అమ్ముకుంటున్నారు. గ్రామాల్లో వ్యవసాయ బోర్ల నీటిని కూడా ఇదేవిధంగా విక్రయిస్తున్నారు. అవి 10 కిలోలీటర్లు, 20 కిలోలీటర్ల చొప్పున వస్తున్నాయి. శివారు ప్రాంతాల్లో 20 కిలోలీటర్ల ట్యాంకర్‌కు రూ.5 వేలు వసూలు చేస్తున్నారు. నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని వచ్చిన ఆటోలు, ట్యాంకర్లకు అన్నింటికి నీటిని అందిస్తున్నాం. నగరంలోని అన్ని ఫిల్లింగ్ స్టేషన్లలో శుక్రవారం ఒక్కరోజే 341 వాహనాల ద్వారా నీటిని సరఫరా చేశాం. కిలోలీటరు ఆటోలు 150, 2 కిలోలీటర్ల ట్యాంకర్లు 97, ఆరు కిలోలీటర్ల ట్యాంకర్లు 94 నీటిని తీసుకువెళ్లాయి.

# కారుమూరి సునీల్ అక్రమ అరెస్ట్ బీసీలను అనగదొక్కే చర్య

## ఇది కేవలం కక్ష సాధింపు చర్య మాత్రమే : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు సనపల రవీంద్ర భరత్

**విశాఖపట్నం , జూన్ 19 ( మనం న్యూస్ ) :** విశాఖపట్నం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బీసీ విభాగం అధ్యక్షులు సనపల రవీంద్ర భరత్ ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి కారుమూరు నాగేశ్వరరావు కొడుకు కారుమూరు సునిల్‌ను అక్రమంగా అరెస్టు చేసి లేని కేసు సృష్టించి అన్యాయంగా వేధిస్తున్నారు. ఇది కేవలం కుట్ర మాత్రమే అని ఉద్దేశపూర్వకంగా వైయస్సార్‌సీపీ నాయకులను వేధిస్తున్నారు. ఇప్పుడు నాడు మద్యం రవాణాలో అక్రమాలు చేశారంటూ. వైయస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో మద్యం సరఫరా, విక్రయాలు అన్నీ పారదర్శకంగా జరిగాయి. అక్రమ మద్యాన్ని పూర్తిగా నియంత్రించడం జరిగింది. మద్యం షాప్‌లు తగ్గించడంతో పాటు, ప్రభుత్వమే స్వయంగా వాటిని నిర్వహించింది. పర్మిట్‌రూమ్‌లు, బెల్టుషాప్‌లు పూర్తిగా రద్దు చేశాం. అయినా లేని మద్యం కేసు సృష్టించి, ఆ కేసులో పార్టీ పెద్దలను ఇరికించే కుట్ర చేశారు. ఇద్దరు మాజీ ఉన్నతాధికారులను అన్యాయంగా జైల్లోనూ ఉంచారు. మాజీ మంత్రి కారుమూరు నాగేశ్వరరావు కుటుంబాన్ని టార్గెట్ చేసి, మద్యం రవాణాలో అక్రమాలు చేశారంటూ, కేసు



బనాయించి, ఆయన కొడుకు కారుమూరు సునిల్‌ను అన్యాయంగా అరెస్ట్ చేశారు. దీన్ని పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం. నిజానికి 2014--19 మధ్య మద్యం సరఫరా, విక్రయాల్లో నాటి సీఎం చంద్రబాబు ఎన్నో అక్రమాలు చేశారు. బార్లకు మేలు చేస్తూ, ప్రివిలేజ్ ఫీజు రద్దు చేసి, ఖజానాకు గండి కొట్టారు. ఎంపిక చేసిన డిస్టిలరీల నుంచి మాత్రమే మద్యం కొనుగోలు చేశారు. ఇంకా అప్పుడు మద్యం షాపులన్నీ టీడీపీ సిండికేట్‌వే. వాటికి అనుబంధంగా పర్మిట్ రూమ్‌లు, ఊరూరా, వాడవాడనా బెల్టుషాప్‌లు. ప్రతి చోటా ఎమ్మార్పీ కంటే ఎక్కువకు మద్యం విక్రయాలు. అంతా అధికారపార్టీ నేతల జేబుల్లోకే. మద్యం ఎక్కువ విక్రయాలు జరిగినా ప్రభుత్వ ఆదాయం పెరగలేదు. మద్యం సరఫరా, విక్రయాల్లో అక్రమాలపై చంద్రబాబుపై ఆ తర్వాత కేసు కూడా నమోదైంది. అధికారంలోకి రాగానే, ఆ కేసును ఎలాగైనా మాఫీ చేసుకోవడంతో పాటు, దాన్నుంచి అందరి దృష్టి మళ్లించడం కోసం, మా ప్రభుత్వ హయాంలో మద్యం సరఫరా, విక్రయాల్లో అక్రమాలు జరిగాయంటూ లేని కేసు సృష్టించి, మా పార్టీ నాయకులను వేధిస్తున్నారు. ఇది అత్యంత హేయం. ప్రభుత్వం ఇకనైనా తన వైఖరి మార్చుకోవాలి. లేని పక్షంలో రాబోయే రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో యాదవ సాదికార జిల్లా అధ్యక్షుడు యడ్ల సుమన్, రాష్ట్ర బీసీ విభాగం జనరల్ సెక్రటరీ తుల్లి చంచంద్రశేఖర్, వార్డు పార్టీ అద్యక్షుడు చోల్లంగి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనే లక్ష్యం

## ఆలయ ఈఓ జల్లేపల్లి వెంకట్రావు

**సింహాచలం , జూన్ 19 ( మనం న్యూస్ ) :** శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో భక్తులకు అందిస్తున్న సౌకర్యాలు, సేవల నాణ్యతను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీ జల్లేపల్లి వెంకట్రావు శుక్రవారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బండారు రాంబాబుతో కలిసి రూ.100, రూ.300 ప్రత్యేక దర్శన క్యూలైన్లను పూర్తిగా పరిశీలించారు. క్యూలైన్లలో ఏర్పాటు చేసిన ప్రతి వాటర్ పాయింట్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేసి, భక్తులకు నిరంతరాయంగా తాగునీరు అందుతున్నదీ లేదీ పరిశీలించారు. క్యూ లైన్ లో ఏర్పాటుచేసిన వాటర్ కూలర్ లోని వాటర్ను స్వయంగా తాగి చూశారు అలాగే శానిటరీ సదుపాయాలను పరిశీలించి, గుర్తించిన చిన్న చిన్న లోపాలను వెంటనే సరిదిద్దాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ఉచిత ప్రసాదాల పంపిణీ కేంద్రాన్ని సందర్శించిన ఈఓ, స్వయంగా ప్రసాదాన్ని స్వీకరించి రుచి పరిశీలించారు. అక్కడ ఉన్న భక్తులతో మాట్లాడి దర్శన ఏర్పాట్లు, టికెట్ బుకింగ్ విధానం, ప్రసాద నాణ్యత తదితర అంశాలపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రసాద నాణ్యత, దర్శన ఏర్పాట్లపై భక్తులు సంతృప్తి



వ్యక్తం చేయడంతో ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భక్తులతో మాట్లాడుతూ, దేవస్థానం అందిస్తున్న ఆన్‌లైన్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఇంటి వద్ద నుంచే వాట్సాప్ గవర్నెన్స్ సేవల ద్వారా కూడా దర్శన టికెట్లను సులభంగా బుక్ చేసుకోవచ్చని వివరించారు. ఈ సేవలపై భక్తుల నుంచి సానుకూల స్పందన రావడంతో సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా అన్నదాన భవనాన్ని సందర్శించిన ఈఓ, అక్కడ ఏర్పాటు చేసిన కోల్డ్ స్టోరేజ్ వ్యవస్థను పరిశీలించి, నాణ్యత, భద్రతా ప్రమాణాల నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు. భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు, పారదర్శకమైన సేవలు అందించేందుకు దేవస్థానం నిరంతరం కృషి చేస్తోందని ఈ సందర్భంగా ఆలయకార్యనిర్వహణాధికారి జల్లేపల్లి వెంకట్రావు తెలిపారు.

# హాస్టళ్లలో మరుగు సమస్య

**అనకాపల్లి , జూన్ 19 ( మనం న్యూస్ ) :** జిల్లాలో వెనుకబడిన తరగతులు (బీసీ), సాంఘిక సంక్షేమ (ఎస్సీ) శాఖల వసతిగృహాల్లో మరుగుదొడ్ల మరమ్మతులు, కొత్తవాటి నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. పాఠశాలలు ప్రారంభమై వారం అయినప్పటికీ పలు వసతిగృహాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి కాకపోవడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. కూటమి ప్రభుత్వం వసతిగృహాల్లోమౌలిక వసతులు కల్పించేందుకు నిధులు కేటాయించినప్పటికీ పనుల పురోగతి ఆశించిన స్థాయిలో లేకపోవడంపై విద్యార్థులు, తల్లిదండ్రులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో 68 బీసీ, ఎస్సీ వసతిగృహాల్లో పారిశుధ్య సమస్యలను పరిష్కరించేందుకు, మరుగుదొడ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.3.39 కోట్లు మంజూరు చేసింది. గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్య విభాగం ఇంజినీరింగ్ అధికారుల పర్యవేక్షణలో ఈ పనులు చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించింది. ప్రస్తుత విద్యా సంవత్సరంలో పాఠశాలలు తెరిచేనాటికి వసతిగృహాల్లో మరుగుదొడ్ల నిర్మాణం పూర్తిచేయాలన్న ప్రభుత్వ ఆదేశాలతో వేసవి సెలవులకు ముందే పనులు ప్రారంభించారు. కానీ తీవ్ర జాప్యం కారణంగా కనీసం సగం పనులు కూడా పూర్తి కాని పరిస్థితి నెలకొంది. ఎస్సీ వసతిగృహాల్లో 47 పనులకుగాను ఏడు మాత్రమే పూర్తయ్యాయి. ఎనిమిది వసతిగృహాల్లో అసలు పనులే మొదలుపెట్టలేదు. గొలుగొండ, రావికమతం మండలం కొత్తకోట, నాతవరం మండలం నాతవరం, చెమ్మచింత, నబ్బవరం, చోడవరంలోని వసతిగృహాల్లో పనులు కొనసాగుతున్నాయి. బీసీ వసతిగృహాల్లో కొన్నిచోట్ల పనులు సగానికిపైగా పూర్తికాగా, మరికొన్నిచోట్ల చివరి దశలో ఉన్నాయి. ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ లోపం, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, నిర్మాణ సామగ్రి సరఫరాలో జాప్యం, చేసిన పనులకు బిల్లులు చెల్లించకపోవడం వంటి కారణాలతో పనులు ఆలస్యమవుతున్నాయని ఉన్నతాధికారులు చెబుతున్నారు. వసతిగృహాల్లో కొత్త మరుగుదొడ్ల నిర్మాణం పూర్తికాకపోవడం, ప్రస్తుతం ఉన్న మరుగుదొడ్లు చాలకపోవడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. ఉదయం పూట కాలకృత్యాలు తీర్చుకోవడానికి మరుగుదొడ్ల వద్ద క్యూ కట్టాల్సి వస్తున్నదని విద్యార్థులు వాపోతున్నారు. ముఖ్యంగా బాలికల వసతిగృహాల్లో ఈ సమస్య మరింత అధికంగా వుంది. వేళకు కాలకృత్యాలు తీర్చుకోకపోతే అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం వుందని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. వసతిగృహాల్లో మరుగుదొడ్ల నిర్మాణ పనులు పూర్తికాకపోవడంపై ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ జె.అనిల్‌కుమార్‌ను వివరణ కోరగా.. పనుల్లో కొంతమేర జాప్యం జరిగిన మాట వాస్తవమేనని, ఇప్పుడిప్పుడే వేగం పుంజుకున్నాయని తెలిపారు. ఈ నెలాఖరులోగా పనులన్నీ పూర్తిచేసి మరుగుదొడ్లను విద్యార్థులకు అందుబాటులోకి తెస్తామని చెప్పారు.

# సాగుకు ముందే 'సుఖీభవ'.. సిరుల జిల్లాలో హర్షాతిరేకాలు

- జిల్లాలో 2.79 లక్షల మంది రైతులకు లబ్ధి
- తొలి విడతగా రూ.183 కోట్లు పెట్టుబడి సాయం విడుదల
- రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు
- నేడు శనివారం రైతుల ఖాతాల్లో రూ.7,000 జమ చేయనున్న కూటమి ప్రభుత్వం నేతృత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఖరీఫ్‌కు ముందే ఆర్థిక ఊతం.
- హర్షం వ్యక్తం చేస్తున్న జిల్లా రైతాంగం



**శ్రీకాకుళం / నిమ్మాడ , జూన్ 19 ( మనం న్యూస్ ) :** అన్నదాతకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుంది. సాగు పెట్టుబడి కష్టాల నుంచి రైతును గట్టెక్కించేందుకు ప్రవేశపెట్టిన 'అన్నదాత సుఖీభవ' పథకానికి శ్రీకారం చుట్టింది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి గానూ ఖరీఫ్ సీజన్ ముందే రైతులకు అండగా నిలిచేందుకు తొలి విడత నిధులను విడుదల చేస్తోంది. శనివారం జరిగే అధికారిక కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బటన్ నొక్కి రైతుల ఖాతాల్లో ఈ నిధులను జమ చేయనున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త సమన్వయంతో శ్రీకాకుళం జిల్లాలో మొత్తం 2,79,100 మంది రైతులకు రూ.183 కోట్ల మేర లబ్ధి చేకూరనుంది. వ్యవసాయాన్ని పండుగ చేయడమే లక్ష్యంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు నేతృత్వంలో ఈ పథకం పక్కాగా రూపుదిద్దుకుంది. గత ప్రభుత్వం రైతు భరోసా' పేరిట ఏడాదికి కేవలం రూ.13,500 మాత్రమే అందించి చేతులు దులుపుకోగా, కూటమి ప్రభుత్వం ఆ మొత్తాన్ని రూ.20 వేలకు పెంచుతూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ఈ ఏడాది తొలి విడతగా రూ.7,000 రైతుల ఖాతాల్లో చేరనున్నాయి. కేంద్ర ప్రభుత్వం 'పీఎం కిసాన్' కింద రూ.2,000, రాష్ట్ర ప్రభుత్వం తన వంతుగా రూ.5,000 కలిపి మొత్తం ఏడు వేల రూపాయలను నేడు అన్నదాతల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేయనున్నారు. సంబంధిత వివరాలను జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చొరవ.. రైతుల్లో హర్షం

వ్యవసాయ శాఖ మంత్రిగా అచ్చెన్నాయుడు బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి రైతాంగ శ్రేయస్సే ధ్యేయంగా జిల్లాలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. గతంలో పంట విక్రయించిన తర్వాత నెలల తరబడి నిధుల కోసం నిరీక్షించాల్సి వచ్చేది. కానీ, ప్రస్తుత ప్రభుత్వం తీసుకున్న ప్రత్యేక చర్యల వల్ల వరి ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో సొమ్ము జమ అవుతోంది. దీనికి తోడు సాగు ప్రారంభంలోనే పెట్టుబడి సాయం అందుతుండటంతో జిల్లా రైతాంగంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. కేవలం పెట్టుబడి సాయమే కాకుండా, వ్యవసాయ వ్యయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం పలు రాయితీలను అమల్లోకి తెచ్చింది. ఎస్సీ, ఎస్టీ రైతులకు ఉచితంగా బిందు, తుంపర్ల సేద్యం యూనిట్లను పంపిణీ చేసేందుకు ఇప్పటికే ఉత్తర్వులు జారీ అయ్యాయి. జిల్లాలోని మెట్ట, మాగాణి భూముల్లో వరి, పత్తి, మిరప, మొక్కజొన్న, పూలు, కూరగాయలు, ఉద్యాన పంటలు సాగు చేసే రైతులు.. ఇప్పటివరకు ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అప్పులపాలయ్యేవారు. ఇప్పుడు ప్రభుత్వం అందిస్తున్న ఈ సాయంతో తమకు ఎంతో ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని జిల్లా అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

### రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. రైతుల తలసరి ఆదాయాన్ని పెంచడమే ప్రభుత్వం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు.ప్రతి రైతుకు నాణ్యమైన విత్తనాలను సబ్సిడీపై అందిస్తున్నామని, ఆధునిక వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించేందుకు బిందుసేద్యం పరికరాలపై 90 శాతం వరకు సబ్సిడీ కల్పిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, పథకాలను రైతులు సద్వినియోగం చేసుకుని దిగుబడులు, ఆదాయాన్ని పెంచుకోవాలని మంత్రి సూచించారు.



# ఈ ఉపాధి ఎవరికి లబ్ధి...!???

- అధికారుల ఆదేశాలు బేఖాతరు...!!?
- ఆగని అక్రమ వసూళ్లు...!!?
- తలో పాపం తిలో పిడికెడు...!??
- కష్టం కూలీలది..
ఆదాయం అధికారుల ది....!???
- ఉపాధి హామీ పథకంలో
ఆగని అక్రమ వసూళ్ల జోరు...
- స్పందించని అధికారులు
- చోద్యం చూస్తున్న ప్రజాప్రతినిధులు
- ఇబ్బందులు పడుతున్న వేతన దారులు



**అనకాపల్లి , జూన్ 19 ( మనం న్యూస్ ) :** దేశంలో వలస కూలీలను నివారించే వారికి ఉపాధి కల్పించాలని లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన ఉపాధి హామీ పథకం వలస కూలీలకు ఏమో కానీ అధికారులకు వరంగా మారింది. అధికారుల ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ ఉపాధి హామీ సిబ్బంది అక్రమ వసూళ్లకు తెరలేపి వారి గల్లా పెట్టిన నింపుకుంటూ లక్షాధికారులు అవుతున్నారంటే ఆశ్చర్యపోక తప్పదు. పేరుకే క్షేత్రస్థాయి సిబ్బంది ఆదాయం మాత్రం అధికారులను మించిపోతోంది అంటే అతిశయోక్తి కాదు. అనకాపల్లి జిల్లాలోని పలు మండలాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పథకంలో అక్రమ వసూళ్ల జోరు ఆగడం లేదు. ఇటీవల మనం దినపత్రికల్లో వరుస కథనాలు ప్రచురితం కావడంతో జిల్లా స్థాయి అధికారులు విచారణ జరిపి ఆదేశాలు జారీ చేసినప్పటికీ క్షేత్రస్థాయి సిబ్బంది కానీ మండల స్థాయి అధికారులు సైతం ఈ అక్రమ వసూళ్లను ఆపడం లేదనేది జగమెరిగిన సత్యం. డబ్బులు ఇస్తే ఆరు రోజులు మస్టర్. లేకుంటే నాలుగు రోజుల మస్టార్ వేస్తూ కూలీలను ఇబ్బందులు పాలు చేస్తున్న క్షేత్రస్థాయి సిబ్బంది ఆగడాలకు అడ్డే లేకుండా పోతుంది. ఉపాధి హామీ పథకంలో పనులు అంచనాలు తయారుచేసిన దగ్గర నుండి పైసలిస్తే కానీ పనులు జరగడం లేదనేది జగమెరిగిన సత్యం. అనకాపల్లి జిల్లాలోని కొన్ని మండలాల్లో 100 రూపాయల వసూళ్లకు ఎన్ని విధాలుగా అడ్డుకట్టలు వేయాలని అధికారులు భావించినప్పటికీ ?100 వసూలు ఆగడం లేదనేది జగమెరిగిన సత్యంగా భావించవచ్చు. ఇంతింతై వటు డింతై అన్న చందంగా. అనకాపల్లి జిల్లాలోని కే కోటపాడు మండలంలో ఈ అక్రమ వసూళ్లు పురుడు పోసుకొని దేవరాపల్లి, చీడికాడ, చోడవరం మండలం లోనే కాకుండా పలు మండలాల్లో ఈ అక్రమ వసూళ్లు రోజురోజుకు పెరిగిపోతుందనేది జగమెరిగిన సత్యం. అయితే అక్రమవసూళ్లపై గతంలో కూడా పలు పత్రికల్లో కథనాలు ప్రచురితం కావడం ఇది రాష్ట్ర స్థాయి అధికారులకు చేరడం అయినా అధికారులు స్పందించకపోవడంలో ఆంతర్యం అంతు చిక్కడం లేదు. వాస్తవంగా క్షేత్రస్థాయిలో చోటామోటా నేతలు మండల స్థాయి అధికారులకు క్షేత్రస్థాయి సిబ్బందికి సహాయ సహకారాలు అందిస్తుండడంతో నియోజకవర్గస్థాయి ప్రజాప్రతినిధులు ఒత్తిడితో ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శలు లేకపోలేదు. ఇదే కాకుండా ఈ అక్రమ వసూళ్లలో చోటామోటా నేతలకే కాకుండా డివిజన్ జిల్లా స్థాయి అధికారులకు సైతం మామూలు అందుతున్నాయి అని విమర్శలు లేకపోలేదు. దీంతో అక్రమవసూళ్లలో భాగస్వామ్యులైన డివిజన్ జిల్లా స్థాయి అధికారులు సైతం మండల స్థాయి అధికారులకు క్షేత్రస్థాయి సిబ్బందికి సహకరిస్తున్నారని విమర్శలు లేకపోలేదు. ఇంత అవినీతి అక్రమాలు జరుగుతున్న సంబంధిత ఉన్నతాధికారులు స్పందించకపోవడంలో ఆంతర్యం అంత చిక్కడం లేదు. ఈ అవినీతి అక్రమాలపై డివిజన్ జిల్లా స్థాయి అధికారులు చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే. ఇప్పటికీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై మనం దినపత్రిక బృందం సేకరించిన వివరాలన్నీ ఉపాధి హామీ పథకం కమిషనర్ కు అందజేసేందుకు సిద్ధపడుతుంది.

## రాష్ట్రాభివృద్ధికి చోదకశక్తిగా పర్యాటకం

### మంత్రి కందుల దుర్గేశ్



**అమరావతి , జూన్ 19 ( మనం న్యూస్ ) :** రాష్ట్రంలో నూతన పర్యాటక విధానం ద్వారా రూ.20వేల కోట్ల భారీ పెట్టుబడులను ఆకర్షించామని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. పబ్లిక్- ప్రైవేట్ పార్ట్నర్‌షిప్ (పీపీపీ) విధానంలో పర్యాటకాభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. శుక్రవారం ఆయన విజయవాడలో మీడియాకు వివరించారు. పర్యాటక రంగాన్ని రాష్ట్రాభివృద్ధికి చోదకశక్తిగా మార్చి భారీ ఎత్తున ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో విప్లవాత్మక నిర్ణయాలను ప్రభుత్వం తీసుకుందని పేర్కొన్నారు. పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా, నూతన పర్యాటక పాలసీ 2024-29 వంటి వాటితో 117 ప్రముఖ సంస్థలతో ఎంవోయూలు కుదుర్చుకుని దాదాపు రూ.20 వేల కోట్ల భారీ పెట్టుబడులకు కృషి చేశామని మంత్రి వివరించారు. దీనిద్వారా 1,22,637 మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. పర్యాటకుల భద్రతను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేకంగా బీచ్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. రాష్ట్రంలోని ఎనిమిది పర్యాటక ప్రాజెక్టులకు కేంద్రం నుంచి రూ.428 కోట్ల నిధులు మంజూరయ్యాయని మంత్రి చెప్పారు. వాటిలో సూర్యలంక బీచ్ అభివృద్ధికి రూ.97.52 కోట్లు, బొర్రా గుహలకు రూ.29.87 కోట్లు, అఖండ గోదావరి పునరుద్ధరణకు రూ.94.44 కోట్లు, గండికోట అభివృద్ధికి రూ.77.91 కోట్లు, అన్నవరం దేవస్థానానికి రూ.25.32కోట్లు, సింహాచలం దేవస్థానానికి రూ.54.04 కోట్లు చొప్పున కేంద్రం అందించిందని వివరించారు. సీబీడీడీ కింద 'అహోబిలం- ఏ స్పిరిట్యుయల్ ఒడిస్సీ'కి రూ.24.96 కోట్లు, నాగార్జున సాగర్ బౌద్ధ సర్క్యూట్‌కు రూ.25 కోట్లు మంజూరయ్యాయని, వీటిని యుద్ధప్రాతిపదికన అభివృద్ధి చేస్తున్నామని ఆయన వెల్లడించారు. సినిమా రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి తెలిపారు. మళ్లీ నంది అవార్డులను ప్రారంభించనున్నట్లు దుర్గేశ్ ప్రకటించారు. ఈ ఏడాది చివర్లో నంది నాటకోత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. పవన్‌కల్యాణ్‌పై వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి పేర్ని నాని సంస్కారహీనుడని దుర్గేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హనుమకొండలో అనారోగ్యంతో ఉన్న చిన్నారిని పవన్ పరామర్శిస్తే, దానిపై పేర్ని చేసిన వ్యాఖ్యలు దుర్మార్గమని మండిపడ్డారు.

## ఇన్‌సర్వీస్ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు కల్పించాలి..కలెక్టర్‌కు ఆపస్ ప్రతినిధుల వినతి

**విశాఖపట్నం , జూన్ 19 ( మనం న్యూస్ ) :** ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుంచి మినహాయింపు కల్పించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) ప్రతినిధుల బృందం జిల్లా అధ్యక్షుడు అవనాపు అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిషోర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించింది. కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో, విద్యా హక్కు చట్టం లో సవరణలు చేపట్టి 2010 సంవత్సరానికి ముందు ఉపాధ్యాయ ఉద్యోగాల్లో చేరిన వారికి టెట్ పరీక్ష తప్పనిసరి నిబంధన నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. అలాగే వారి ఉద్యోగ భద్రత, పదోన్నతులపై ఎలాంటి ప్రతికూల ప్రభావం పడకుండా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఏబీఆర్ఎస్ఎం జాతీయ సంస్థ పిలుపు మేరకు ఈ విజ్ఞప్తిని చేపట్టినట్లు నాయకులు తెలిపారు. జిల్లా కలెక్టర్ ద్వారా ఈ వినతిపత్రం ప్రతులను ప్రధానమంత్రి, కేంద్ర విద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లాలని జిల్లా అధ్యక్షుడు అవనాపు అరుణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి జి.టి.వి. సుదర్శన్ పట్నాయక్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మారకొండపట్నాయుని



శ్రీనివాస్, కోశాధికారి కనకల సన్యాసినాయుడు, మీడియా కన్వీనర్ విన్నకోట ఫణికుమార్, జీవీఎంసీ నగర శాఖ అధ్యక్షుడు ప్రకాష్, జిల్లా ఉపాధ్యక్షులు తాలాడ అప్పలనాయుడు, లగుడు అప్పారావు, తనుకు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# జివిఎంసి టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కు 20 వినతులు

## జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు

**విశాఖపట్నం , జూన్ 19 ( మనం న్యూస్ ) :** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమంలో 20 వినతులు స్వీకరించడమైనదని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకరరావు తెలిపారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశం మందిరంలో సీపీలు, డీసీపీలు, ఏసీపీ లతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానరు మాట్లాడుతూ జీవీఎంసీ లో ప్రతి శుక్రవారం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న "టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్" కార్యక్రమానికి సంబంధించి 20 వినతులు స్వీకరించడం జరిగినదని, అందులో ముఖ్యంగా మధురవాడ జోన్ కు 05, ఈస్ట్ జోన్ కు 06, నార్త్ జోన్ కు 01, వెస్ట్ జోన్ కు 01, పెందుర్తి జోన్ కు 04, గాజువాక జోన్ కు 03 వినతులు వచ్చాయని తెలిపారు. స్వీకరించిన వినతులను/



ఫిర్యాదులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆదేశించడమైనదన్నారు. పట్టణ ప్రణాళికా విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం కార్యక్రమంలో ప్రజలు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు.

# జీవీఎంసీ వెస్ట్ జోన్ ఆఫీసులో ఏసీబీ దాడి..రూ.30 వేలు లంచం తీసుకుంటూ దొరికిన జూనియర్ అసిస్టెంట్



**విశాఖ , జూన్ 19 ( మనం న్యూస్ ) :** విశాఖ ఎన్ఏడీ కొత్త రోడ్డు జంక్షన్ సమీపంలోని జీవీఎంసీ వెస్ట్ జోనల్ కార్యాలయంలో శుక్రవారం ఏసీబీ అధికారులు మెరుపు దాడి చేశారు. ఓ వ్యక్తి కుటుంబ సభ్యునికి సంబంధించిన మరణ ధ్రువీకరణ పత్రం (డెత్ సర్టిఫికెట్) జారీ చేసేందుకు జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రూ.30,000 లంచం డిమాండ్ చేశారు. బాధితుడి ఫిర్యాదుతో ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి ఆధ్వర్యంలో రంగంలోకి దిగిన అధికారులు.. కార్యాలయంలో బాధితుడి నుండి శ్రీనివాస్ నగదు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# వర్షం బీభత్సం జీడి తోటలు నాశనం..లబోదిబోమంటున్న గిరి రైతులు

**అనకాపల్లి / చీడికాడ , జూన్ 19 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలో ఇటీవల కురిసిన వర్షాలకు జీడి తోటలో నేల కూలిన సంఘటన తో గిరిజన రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. చీడికాడ మండలంలోని కోణం పంచాయతీ శివారు గుంటి గ్రామానికి చెందిన. కాదేల శ్రీరామ్ మూర్తి, జన్ని లక్ష్మణరావు, జన్ని ఎర్రయ్య, కోటా చిన్న దేవుడు, నాకు చెందిన సుమారు 15 ఎకరాల జీడి తోటలు బుధవారం కురిసిన గాలి వర్షానికి నేలమట్టమయ్యాయి. సుమారు 50 సంవత్సరాలుగా వారికి ఆదాయం సమకూరుస్తున్న తోటలు నేలమట్టం కావడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. అధికారులు తక్షణమే స్పందించి తమకు ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలు అందించాలని బాధితులు కోరుతున్నారు. ప్రకృతి




వైపరీత్యాల వల్ల పంట నష్టం కలిగితే ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గిరిజన రైతులు కోరుతున్నారు.


# ఐపీఎస్ విశాల్ గున్ని సస్పెన్షన్ పొడిగింపు



**అమరావతి , జూన్ 19 ( మనం న్యూస్ ) :** సీనియర్ ఐపీఎస్ అధికారి విశాల్ గున్ని సస్పెన్షన్ గడువును ప్రభుత్వం పొడిగించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటికే ఆయన సస్పెన్షన్‌ను ప్రభుత్వం మూడు సార్లు పొడిగించింది. ముంబయి నటి జెత్వానీ కేసులో 2024 ఆగస్టులో ప్రభుత్వం ఆయన్ని సస్పెండ్ చేసింది. అప్పటి నుంచి ప్రతి ఆరు నెలలకు సస్పెన్షన్‌ను పొడిగించుకుంటూ వస్తోంది. తాజాగా సమావేశమైన రివ్యూ కమిటీ ఆయన సస్పెన్షన్ గడువును 2026 సెప్టెంబరు 4 వరకూ పొడిగించింది. దీనిపై చర్యలు తీసుకోవాలని డీజీపీని ప్రభుత్వం ఆదేశించింది.

# నరసింహ స్వామిని దర్శించుకున్న రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్

**సింహాచలం , జూన్ 19 ( మనం న్యూస్ ) :** రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ శుక్రవారం సింహాచలంలోని శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి జల్లేపల్లి వెంకట్రావు ఆదేశాల మేరకు, సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరరావు చైర్మన్ కి స్వాగతం పలికారు. వేద పండితులు నాదస్వర, వేదమంత్రాలతో ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చైర్మన్ ముందుగా అత్యంత మహిమాన్వితమైన 'కప్ప స్తంభాన్ని' ఆలింగనం





చేసుకున్నారు. అనంతరం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం వేద పండితులు ఆయనకు వేద ఆశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించారు. అనంతరం డీఈఓ సింగం రాధ, ఏఈఓ కె. తిరుమలేశ్వరరావు లు స్వామివారి ప్రసాదాలను, జ్ఞాపికగా స్వామివారి చిత్రపటాన్ని చైర్మన్ కి అందజేశారు.

## జోనల్ కమిటీ పిలుపుమేరకు సింహాచలం డిపో లో ధర్నా




**సింహాచలం , జూన్ 19 ( మనం న్యూస్ ) :** జోనల్ కమిటీ పిలుపుమేరకు సింహాచలం డిపో ఎదుట ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిధిలుగా జిల్లా చైర్మన్ ప్రాణ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వై రాంబాబు. హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ డిపార్ట్మెంట్ ఇచ్చిన పిడి 1/2019 సర్క్యూలర్ ను విశాఖపట్నం జిల్లా లో ఉన్న వివద డిపో మేనేజర్లు అమలు చేయటం లేదని, ఆకారణంగా ఉద్యోగస్తులు అన్యాయం నకు గురై పోతున్నారని ఈవిషయం పై ప్రభుత్వం, డిపార్ట్మెంట్ అధికారులు స్పందించి త్వరగా న్యాయం చేయాలని ప్రకటన లో తెలిపారు. ఈకార్యక్రమంలో డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ టిఎన్‌రావు మరియు సీవీపీ అచ్చిబాబు క్యాషియర్ అప్పారావు అధిక సంఖ్యలో ఉద్యోగస్థులు,మహిళా ఉద్యోగస్తులు, అత్యధికమంది గేట్ ధర్నా కార్యక్రమం లో పాల్గొని సింహాచలం డిపో వద్ద భారీగా నిరసనలతో హోరెత్తించారు.

# దేశాన్ని కాపాడిన సైనికుడి సొంత స్థలానికే రక్షణ లేదా ?

## అధికారుల నిర్లక్ష్యంపై మాజీ సైనికుడి ఆవేదన



**విశాఖపట్నం , జూన్ 19 ( మనం న్యూస్ ) :** దేశ సరిహద్దుల్లో విధులు నిర్వర్తిస్తూ ప్రజల భద్రత కోసం ఎన్నో ఏళ్లు సేవలందించిన ఓ మాజీ సైనికుడు, ఇప్పుడు తన సొంత స్థలాన్ని కాపాడుకోవడానికి అధికారుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎక్స్ సర్వీస్‌మెన్ కాలనీ, శ్రీహరిపురానికి చెందిన మాజీ సైనికుడు బండి కృష్ణరావు (తండ్రి రామారావు) తెలిపిన వివరాల ప్రకారం, తాను 1999వ సంవత్సరంలో ములగడ పరిధిలోని గుల్లలపాలెంలో సర్వే నెం.38లో ప్లాట్ నెం.70కు చెందిన 200 గజాల స్థలాన్ని కొనుగోలు చేశానని తెలిపారు. అనంతరం ఆ స్థలంలో రేకుల షెడ్డు నిర్మించి తన ఆధీనంలో ఉంచుకున్నానని చెప్పారు. అయితే, కొంతకాలంగా తన స్థలంపై కన్నేసిన కొందరు వ్యక్తులు నకిలీ పత్రాలు సృష్టించి ఆక్రమణకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా తాలాడ సోమేష్ అనే వ్యక్తి రాత్రి వేళల్లో తన స్థలంలో ఉన్న రేకుల షెడ్డు తొలగించి, ఆ స్థలాన్ని ఆక్రమించి అక్రమ నిర్మాణ పనులు చేపట్టాడని ఆరోపించారు. ఈ విషయంపై సచివాలయ ప్లానింగ్ సెక్రటరీ, జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు, మండల తహసీల్దార్ సహా పలువురు అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని కృష్ణరావు వాపోయారు. సంబంధిత అధికారులకు అన్ని ఆధారాలు సమర్పించినా సమస్య పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. భూ ఆక్రమణదారుడికి కొందరు అధికారులు సహకరిస్తున్నారనే అనుమానాలు వ్యక్తం చేసిన మాజీ సైనికుడు, తమ ఫిర్యాదులను ఉద్దేశపూర్వకంగానే పట్టించుకోవడం లేదని ఆరోపించారు. భూ వివాదంపై సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ సందర్భంగా ఆయన భావోద్వేగంగా మాట్లాడుతూ, దేశ సరిహద్దుల్లో నిలబడి ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడాం. కానీ నేడు మా కుటుంబానికి చెందిన స్థలాన్ని కాపాడుకునేందుకు కూడా న్యాయం కోసం అధికారుల చుట్టూ తిరగాల్సి వస్తోంది. సైనికుడికి, అతని కుటుంబానికి రక్షణ లేకపోవడం బాధాకరం” అని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ సైనికుడి ఆరోపణలపై సంబంధిత అధికారులు స్పందించి, భూ యాజమాన్య పత్రాలు, ఆక్రమణ ఆరోపణలపై నిష్పక్షపాత విచారణ జరిపి నిజానిజాలు వెలికి తీయాలని స్థానికులు కోరుతున్నారు. ఈ వ్యవహారంలో అధికార యంత్రాంగం ఎలా స్పందిస్తుందన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.



WANTED REPORTERS

మనం
జనం కోసం అక్షర యజ్ఞం...

రెండు తెలుగు రాష్ట్రాల్లో తనకంటూ ఓ ప్రత్యేకతను సంతరించుకుని ప్రజల గొంతుకై కొనసాగుతున్న మనం తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు విలేకరులు కావలెను. స్థానిక సమస్యలపై అవగాహన కలిగి తెలుగు భాషపై పట్టున్నవారు సంప్రదించగలరు..

కావలసిన జిల్లాలు

విశాఖపట్నం , అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు

పైన పేర్కొన్న జిల్లాలకు వాటి పరిధిలోని మండలాలకు రిక్రూట్మెంట్ జరుగుతుంది.

ఆసక్తి కలవారు సంప్రదించగలరు

విలేకరులు కావలెను (కాంటాక్ట్ ఇమీడియెట్లీ)

ఎం.వి.ఎస్.జి. తిలక్, ఉత్తరాంధ్ర రీజినల్ బ్యూరో చీఫ్

e-mail id : journalist.tilak03@gmail.com

సంప్రదించాల్సిన నెంబరు : 94945 24365

# ఏయూలో పలువురు డీన్‌ల నియామకం

## ఉత్తర్వులు అందజేసి అభినందించిన వీసీ

**ఆంధ్రవిశ్వవిద్యాలయం , జూన్ 19 ( మనం న్యూస్ ) :** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో పరిపాలనా సంబంధంగా పలువురు డీన్‌లు, అసోసియేట్ డీన్‌లను నియమిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేసారు. ఈ సందర్భంగా వారికి ఏయూ వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్ ఉత్తర్వులను అందజేసి అభినందించారు. ఐక్యూఏసి కోఆర్డి నేటర్‌గా ఆచార్య ఎన్.అన్నపూర్ణ, పీజీ–ప్రొఫిషనల్ కోర్సుల డీన్‌గా ఆచార్య వై.అబ్బులు, డీన్ – యూజీ ఎగ్జామినేషన్స్‌గా ఆచార్య బి.మునిస్వామి, బ్రాండింగ్–మీడియా అసోసియేట్ డీన్‌గా ఆచార్య సి.ఎం వినయ కుమార్, ఆర్ అండ్ డి అసోసియేట్ డీన్‌లుగా టి.ఆర్ జ్యోత్స్న, పి.ఏడు కొండలు, సిడిఓఇ అసోసియేట్ డైరెక్టర్‌గా ఆచార్య వి.లక్ష్మి, పిజీ–ప్రొఫెషనల్ కోర్సులు అసోసియేట్ డీన్‌గా ఆచార్య పి.వి లక్ష్మీ నారాయణ, కాన్ఫిడెన్షియల్(ఎగ్జామినేషన్స్) డీన్‌గా ఎల్.ఎస్.వి ప్రసాద్, ఆలుమ్ని అఫైర్స్–కార్పొరేట్ రిలేషన్స్ అసోసియేట్ డీన్‌గా ఆచార్య ఎన్.సాల్మన్ బెన్నీ, విద్యార్థి సంక్షేమం అసోసియేట్ డీన్‌గా ఆచార్య వి.ధనరాజు, ఎన్‌సిఏ కోఆర్డినేటర్‌గా ఆచార్య కె.సరస్వతి విద్యార్థి, హాస్పిటాలిటీ– ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ అసోసియేట్ డీన్‌గా ఆచార్య సి.హెచ్ ఆశ ఇమ్మానియల్ రాజు, స్పాట్ వేల్యుయేషన్ అసోసియేట్ డీన్‌గా ఆచార్య కె.రమేష్ బాబు, సెంటర్ ఫర్ డిఫెన్స్ స్టడీస్ గౌరవ డైరెక్టర్‌గా ఆచార్య సి.వి నాయుడు నియమితులయ్యారు. అదే విధంగా గతంలో ఇతర పదవులకు డీన్‌లు, అసోసియేట్ డీన్‌లుగా నియమితులైన వారికి కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.